తెలుగు డిజిటల్ పత్రిక

T MEDIA

# వేద

(టీ మీడియా అనుబంధం)

అక్షరం ఆయుధం, వార్తే మార్గం

2026 JULY 24 శుక్రవారం

సంపుటి : 01

సంచిక : 205

ధర : ₹ 5.00

నిజం నిష్పక్షపాతం | సమాజం కోసం | 24/7 వార్తలు | డిజిటల్ యుగం | సత్యం మా లక్ష్యం

## వినువీధిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని - శాటిలైట్ తయారీ శిక్షణకు ఎంపికైన కందుల జెస్సీ



పేదరికం ఆ అమ్మాయి కలలకు అడ్డుకాలేదు. నింగిని చూస్తూ పెరిగ్గిన ఆ విద్యార్థి ఇప్పుడు నింగిని ఛేదించే విజ్ఞాన యాత్రకు సిద్ధమైంది. పట్టుదలతో శాటిలైట్ తయారీ శిక్షణకు ఎంపికైంది. అందరికీ స్ఫూర్తిగా నిలిచింది.

తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం ప్రభుత్వ జేష్పీ బాలికోన్నత పాఠశాలలో కందుల జెస్సీ పదోతరగతి చదువుతోంది. ఆమె తండ్రి శ్రీను పంద్రంగి పని చేస్తుండగా తల్లి అరుణ గృహిణి. రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద కుటుంబం వారిది. చిన్నప్పట్ నుంచి చదువులో ప్రతిభ కనబరిచే జెస్సీ సైన్స్ అండ్ టెక్నాలజీపై ఆసక్తి పెంచుకుంది. ఎప్పటికైనా శాటిలైట్ ప్రయోగం, రాకెట్ తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. కలలు కనడం కాదు వాటిని సాకారం చేసుకోవాలనే అబ్దుల్ కలాం సందేశాన్ని ఒంటపట్టించుకున్న ఈ బాలిక ఆ దిశగా కృషి చేసింది. టీచర్ల ప్రోత్సాహంతో స్కూల్‌లోని ప్రయోగశాలలో వినూత్న ఆవిష్కరణలు చేసింది.

**21 మంది ఎంపిక :** అంతరిక్ష రంగంలో బాలికలను ప్రోత్సహించేందుకు కేంద్రం వినూత్నంగా తీసుకొచ్చిన శక్తి శాట్ మిషన్ ఆ విద్యార్థి కలలను నిజం చేసింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ అంతరిక్షంపై ఆసక్తి కలిగ్గిన వారి నుంచి గతేడాది ఎంట్రీలు ఆహ్వానించారు. 108 దేశాలకు చెందిన 12వేల మంధి బాలికలు పేరు నమోదు చేసుకున్నారు.

## పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో 545 పోస్టులు - జీతం నెలకు రూ.70వేల పైనే!

బ్యాంకింగ్ రంగంలో స్థిరపడాలనుకుంటున్నవారికి ఢిల్లీలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్(పీఎన్‌బీ) శుభవార్త చెప్పింది. హెచ్ఆర్ విభాగంలో దేశవ్యాప్తంగా వివిధ శాఖల్లో లోకల్ బ్యాంక్ ఆఫీసర్ ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసింది. తెలుగు రాష్ట్రాల్లో కూడా ఖాళీలు ఉన్నాయి. ఈ క్రమంలోనే అర్హులైన అభ్యర్థులు అప్లై చేసుకోవాలని సూచించింది. మరి మొత్తం పోస్టులు ఎన్ని? ఎవరు అర్హులు? ఎలా అప్లై చేసుకోవాలి? జీతం ఎంత? సహా మరిన్ని వివరాలు ఈ స్టోరీలో చూద్దాం.

**పోస్టు పేరు - ఖాళీల వివరాలు:**

**లోకల్ బ్యాంక్ ఆఫీసర్ (ఎల్‌బీఓ): 545 పోస్టులు**

**రాష్ట్రాల వారీగా ఖాళీల సంఖ్య:**

- ఆంధ్రప్రదేశ్ - 4
- గుజరాత్ - 77
- కర్ణాటక - 78
- మహారాష్ట్ర - 67
- తెలంగాణ - 41
- తమిళనాడు - 51
- పశ్చిమ బెంగాల్ - 80
- జమ్మూ & కాశ్మీర్ - 09
- లద్దాఖ్ - 02
- అరుణాచల్ ప్రదేశ్ - 04
- అస్సాం - 85
- మణిపూర్ - 06
- మేఘాలయ - 08
- మిజోరం - 05
- నాగాలాండ్ - 05
- సిక్కిం - 05
- త్రిపుర - 18

**విద్యార్హతలు:**

- ఒక అభ్యర్థి ఒక రాష్ట్రానికి సంబంధించిన పోస్టులకు మాత్రమే అప్లై చేసుకోవాలి. రెండు మూడు స్టేట్స్ కలిపి దరఖాస్తు చేయకూడదు. ఆగస్టు 9, 2026 నాటికి గుర్తింపు పొందిన యూనివర్సిటీ లేదా సంస్థ నుంచి ఏదైనా విభాగంలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉండాలి. అలాగే ఆర్‌బీఐ గుర్తింపు పొందిన కమర్షియల్ లేదా రీజనల్ రూరల్ బ్యాంక్‌లో కనీసం ఏడాది పని చేసి అనుభవం ఉండాలి. అదే విధంగా అభ్యర్థులు సంబంధిత రాష్ట్ర స్థానిక భాష చదవడం, రాయడం, మాట్లాడడంలో ప్రావీణ్యం కలిగి ఉండాలి.

## బాల మేధావులు భళా!

## పాఠశాల ఎన్నిక కోసం ఏకంగా ఈవీఎం తయారీ

ఆ విద్యార్థులు చదువుతున్నది కేవలం ఐదోతరగతే. కాని వారి ఆలోచనలు మాత్రం ఐదు డిగ్రీలు చదివారేమో అన్నట్టుగా ఉన్నాయి. సాంకేతికతను సద్వినియోగం చేసుకుని కృత్రిమ మేధను తమ ఉపాధ్యాయుల్లో ఒకరిగా చేర్చుకుని ఏఐతో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాన్ని రూపొందించారు. ఆ విచ్చర పిడుగులు తయారుచేసిన ఆ యంత్రాన్ని చూస్తే ఎవరూ వీళ్ళ ఇంతా టాలెంటెడ్‌గా ఉన్నాయ అని అనకమానరు. ఆ బాలమేధావులు సృష్టించిన ఓటింగ్ యంత్రాన్ని చూడాలంటే సికింద్రాబాద్‌లోని

**పాఠశాల ఎన్నిక కోసం ఓటింగ్ యంత్రం :**

పాఠశాలలో విద్యాబోధనతో పాటు ప్రపంచంతో పోటీపడే విధంగా నూతన సంస్కరణలను నేర్చుకుంటున్నరి విద్యార్థులు. ఐదో తరగతి చదువుతున్న ఈ బాలల బృందం వినూత్నంగా పాఠశాల మంత్రివర్గ ఎన్నికల కోసం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాన్ని తయారుచేశారు.

సికింద్రాబాదే తిరుమలగిరి సెయింట్ జోసెఫ్ పాఠశాల విద్యార్థులు ప్రపంచం అందుబాటులో ఉన్న సాంకేతికతను వినియోగించుకుని ఈ ఓటింగ్ మెషీన్‌ను రూపొందించారు.

రానున్న పోటీ ప్రపంచానికి మేధావులను తయారుచేసేలా నిర్మాణాత్మక కార్యకలాపాలకు శ్రీకారం చుట్టారి చిన్నారులు.

